క్లుప్తంగా

తాగునీరు అందించాలి

పెనుబల్లి: గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్త కుండా సక్రమంగా నీటిని సరఫరా చేయాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి సంబంధిత అధికారులను ఆదేశించారు. పెనుబల్లి మండలంలోని మర్లకుంట, ముత్తగూడెం, పెనుబల్లి గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా సక్రమంగా జరగటం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. దీంతో ఆమె ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఫోన్ చేసి వేసవిలో తాగునీటి సమస్యల లేకుండా చూడాలని, సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ



విద్యార్థి యశంత్‌ను అభినందిస్తున్న హెచ్ఎం

ముదిగొండ: మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఇటీవల నిర్వహించిన 67వ ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్–14 బాలుర క్రికెట్ పోటీల్లో మండలంలోని బాణాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎం.యశ్వంత్ ఖమ్మం జిల్లా జట్టు తరుపున రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచాడు. ఈ సందర్భంగా శనివారం యశ్వంత్‌ను పాఠశాల హెచ్ఎం వెంకట్రామిరెడ్డి, పీఈటీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

నియామకం



నియామక పత్రం అందుకుంటున్న అలవాల కరుణాకర్

సత్తుపల్లిటౌన్: నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ పొలిటికల్ వింగ్ జాతీయ అధ్యక్షుడిగా అలవాల కరుణాకర్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని ఎన్‌సీసీ జాతీయ కార్యవర్గ సమావేశంలో శనివారం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యామ్‌పాల్, ఆలిండియా కాంగ్రెస్ కమిటీ మైనార్టీ సెల్ వైస్ చైర్మన్ అనీల్ థామస్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. దేశంలో క్రైస్తవ సంఘాల బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కరుణాకర్‌కు ఎన్‌సీసీ జాతీయ సెక్రటరీ జనరల్ సిల్వియ జయదీప్ నంబూరి, జాతీయ ఉపాధ్యక్షురాలు బ్రెటై బ్యూలా, నేషనల్ కోఆర్డినేటర్ బిషప్ జేమ్స్ చాకో, సాలి భాస్కర్, ఆదిమళ్ల అనోక్, మర్రి రాజు, ఏసుదాసు, రాష్ట్ర పొలిటికల్ వింగ్ అధ్యక్షుడు పింగళి సామేలు, కన్వీనర్ బాలస్వామి అభినందనలు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

కొణిజర్ల: మండలంలోని తనికెళ్లలో గల గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.మానస శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గురుకుల సెట్ కామన్ ఎంట్రన్స్ పరీక్ష నిమిత్తం ఈ నెల 2 నుంచి ఏప్రిల్ 12 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారులకు ఏప్రిల్ 24న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గిరిజన బాలికలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న సుధాకర్

తల్లాడ: మండలంలోని గొల్లగూడెం గ్రామంలో శనివారం సీసీ రోడ్ల నిర్మాణానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ శంకుస్థాపన చేశారు. ఎస్‌డీఎఫ్, ఈజీఎస్ ద్వారా గ్రామంలో సీసీ రోడ్లను నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వీరారెడ్డి, కిరణ్, కార్యదర్శి యాకయ్య, బాలక్రిష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో సరోజినీ నాయుడు వర్ధంతి

కొణిజర్ల: మండలం బస్వాపురంలో గల తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో శనివారం భారత కోకిలగా పేరుగాంచిన స్వాతంత్ర్య సమరయోధురాలు, తొలి మహిళా గవర్నర్ సరోజిని నాయుడు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సోమ్లా, సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణారావు, మురళీధరరావు, సక్రామ్, వెంకటేశ్వర్లు, భాస్కర్, నాగేశ్వరరావు, నెహ్రూ అశోక్ కుమార్, రాంకిషన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాట తప్పదు

- గృహజ్యోతి పథకం నిరంతర ప్రక్రియ
- ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లి: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేసి మాట నిలబెట్టుకుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం గృహజ్యోతి పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ నెల నుంచి విద్యుత్ వినియోగదారులకు జీరో బిల్లు వస్తుందని, 200 యూనిట్లు వాడుకునేలా వినియోగదారులు విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 51,279 కుటుంబాలకు గృహజ్యోతి వల్ల రూ.1,000లు లబ్ధి చేకూరుతుందన్నారు. రాబోయే రోజుల్లో మిగిలిన గ్యారెంటీలను కూడా అమలు చేసి తీరుతామన్నారు.

వినియోగదారుల ఫోన్లకు స్పందించండి..

విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది వినియోగదారులు చేసే ఫోన్లకు స్పందించి సమస్యను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 11కేవీ విద్యుత్‌వైర్ల సమస్యలు ఉంటే ఎమ్మెల్యే నిధులనుంచి చర్యలు తీసుకుంటామని.. నివేదిక ఇవ్వాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డాక్టర్ మట్టా దయానంద్, మున్సిపల్ కమిషనర్ ఎం.రవిబాబు, విద్యుత్‌శాఖ డీఈఈ ఎల్.రాములు, ఏడీఈ ప్రసాద్, ఏఈ శరత్‌బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలారాణి, కౌన్సిలర్లు ఎస్.కె.మౌలాలీ, నాగుల్‌మీరా పాల్గొన్నారు.



సత్తుపల్లి: లబ్ధిదారుడికి జీరో బిల్లు అందజేస్తున్న ఎమ్మెల్యే రాగమయి, అధికారులు

ఏన్కూరు: మండలంలోని భద్రుతండాలో గృహజ్యోతి పథకాన్ని ఎంపీపీ అరెం వరలక్ష్మి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 200 యూనిట్లలోపు వాడకం, తెల్లరేషన్ కార్డు ఉండి ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి గృహజ్యోతి పథకం వర్తిస్తుందన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని వారు ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ ఉమాకాంత్, లైన్‌మెన్ కృష్ణ పాల్గొన్నారు.



కొణిజర్ల: పల్లిపాడులో జీరో బిల్లు అందజేస్తున్న ట్రాన్స్‌కో ఎస్ఈ సురేందర్

కొణిజర్ల: గృహజ్యోతి పథకం నిరంతర ప్రక్రియ అని దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ట్రాన్స్‌కో ఎస్ఈ సురేందర్ తెలిపారు. మండలంలోని పల్లిపాడులో, పాత కాచారం గ్రామంలో జీరో బిల్లుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన శనివారం సాయంత్రం ప్రారంభించారు. కార్యక్రమంలో పెద్దగోపతి ఏడీఈ తిలక్, ఏఈ శ్రీధర్, ఏఈలు స్వాతి, సురేష్, సీనియర్ లైన్ ఇన్స్‌పెక్టర్ కె.సీతారామయ్య సిబ్బంది పాల్గొన్నారు.

పట్టు బట్టి సాధించారు..



షేక్ గౌషియా



తిరపతమ్మ



కృష్ణారావు



బ్రహ్మందర్‌రావు



రాజేశ్వరి

తల్లాడ: వివాహం వారి పట్టుదలకు అడ్డు రాలేదు. భర్త ప్రోత్సాహంతో చదువుకొని ప్రభుత్వ కొలువులు సాధించారు. తల్లాడ మండలంలో ఐదుగురు టీజీటీ పోస్టులకు ఎంపికయ్యారు. తల్లాడ మండలం మల్లవరం గ్రామానికి చెందిన పరిగడుపు తిరపతమ్మ టీజీటీ లెక్చరర్‌గా, తల్లాడకు చెందిన షేక్ గౌషియా టీజీటీ ఇంగ్లీష్ టీచర్‌గా ఉద్యోగం సాధించారు. దీంతో వీరిద్దరిని పలువురు అభినందించారు.

అన్నారుగూడెంలో..

మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో టీజీటీలో ముగ్గురు ఉపాధ్యాయ పోస్టులు సాధించారు. తోట కృష్ణారావు, సూదా బ్రహ్మందర్‌రావు, నీలం రాజేశ్వరీ టీజీటీలో పోస్టులు సాధించి ఆదర్శంగా నిలిచారు.

గురుకుల ఉపాధ్యాయుడిగా బాలకృష్ణ..

వేంసూరు: మండలంలోని పల్లెవాడ గ్రామానికి చెందిన మొద్దు బాలకృష్ణ శుక్రవారం విడుదలైన గురుకుల టీజీటీ ఫలితాల్లో టీజీటీ విభాగంలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా కొలువు సాధించారు. బాలకృష్ణ 1 నుంచి 5వ తరగతి వరకు పల్లెవాడ ప్రాథమిక పాఠశాలలో, 6వ నుంచి 10 వరకు చౌడవరం ఉన్నత పాఠశాలలో, ఇంటర్, డిగ్రీ సత్తుపల్లి శాంతినికేతన్ పాఠశాలలో పూర్తి చేశారు. బీఈడీ భువనగిరిలో పూర్తి చేశారు. దీంతో గ్రామస్తులు బాలకృష్ణను అభినందించారు.



బాలకృష్ణ

పేదింటి బిడ్డకు రెండు కొలువులు..

ముదిగొండ: మండలంలోని వెంకటాపురానికి చెందిన గంటా వెంకటేశ్వర్లు, మహాలక్ష్మిల కూతురు అనురాధ రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది. నిరుపేద కుటుంభంలో జన్మించిన ఆమె కష్టపడి పట్టుదలతో ఉన్నత చదువులు చదివింది. వివాహం జరిగినప్పటికీ, చదువు మాత్రం ఆపకుండా డిగ్రీ పూర్తి చేసింది. అనంతరం బీఈడీ చదువుతూ నిరుపేద కుటుంబాన్ని భారంగా మోస్తూ, మరోవైపు ఉద్యోగాల కోసం పట్టు బట్టింది. పంచాయతీ కార్యదర్శిగా నియామకం పొందడంతో ఆమెలో, ఆకుటుంబంలో ఆనందోత్సాహంగా ఉప్పొంగింది. మళ్లీ హైద్రాబాద్‌లో కోచింగ్ తీసుకుని గురుకుల టీజీటీ సోషల్ ఉద్యోగాన్ని పొందింది.



అనురాధ

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



కల్యాణలక్ష్మి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా: వైరాలోని మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం 36 మంది లబ్ధిదారులకు షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నట్లు వివరించారు. నాయకులు రంగారావు, రత్నం, వెంకటనర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి..

వైరారూరల్: మండలంలోని స్నానాల లక్ష్మీపురం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 8 నుంచి నిర్వహించే మహాశివరాత్రి జాతర వేడుకలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ఆదేశించారు. స్నానాల లక్ష్మీపురంలో శనివారం మహాశివరాత్రి జాతర పోస్టర్లు ఆవిష్కరించిన అనంతరం జాతర నిర్వాహణపై అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించి వినియోగదారులకు జీరో బిల్‌ను అందజేశారు. అంతకు ముందు స్టేజీపినపాక గ్రామంలో చౌకదుకాణం ప్రారంభించి సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం నారపునేనిపల్లి, ముసలిమడుగు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మార్కెఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, ఎంపీపీ పావని, జెడ్పీటీసీ నంబూరి కనకదుర్గ, నాయకులు వెంకటనర్సిరెడ్డి, రత్నం, రామకృష్ణ, తహసీల్దార్ కే.వీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ముగిసిన రాజశ్యామల యాగం



పూజలు నిర్వహిస్తున్న మల్లు నందిని

ఎర్రుపాలెం: తెలంగాణ తిరుపతి జమలాపురం గ్రామ సమీపంలో కాంగ్రెస్ నాయకుడు వేజండ్ల సాయికుమార్ ఆధ్వర్యంలో గత 3 రోజుల నుంచి నిర్వహిస్తున్న శ్రీరాజశ్యామల యాగం శనివారంతో ముగిసింది. పురోహితులు మడుపల్లి సతీష్ శర్మ నేతృత్వంలో పలువురు అర్చకులు, రుత్వికులు మంగళ వాయిద్యాలతో నిర్వహించిన గణపతిపూజ, దేవతాహోమాలు, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాల్లో మల్లు నందిని పాల్గొని పూజలు నిర్వహించారు. జమలాపురం ఆలయ ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ, అర్చకులు ఉప్పల రాజీవ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్ చేసిన పోలీసులు



పోలీసులు సీజ్ చేసిన ఇసుక ట్రాక్టర్లు

సాక్షి ఎఫెక్ట్..

వైరారూరల్: మండలంలోని పలు గ్రామాల్లో వైరా నది నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న వైనంపై అధికారులు దృష్టి సారించారు. మండలంలో అధికారికంగా ర్యాంప్ లేకపోయినా కొందరు ప్రజాపతినిధులు, నాయకులు రెండు వర్గాలుగా ఏర్పడి ట్రాక్టర్ కొంత నగదు వసూలు చేసి ఇసుక వ్యాపారులకు సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయమై 1వ తేదీన 'సాక్షి'లో 'ఇసుకాసురులు' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో ఏసీపీ ఎం.ఏ.రెహమాన్ ఆదేశాల మేరకు ఎస్సై ఏ.వంశీకృష్ణ భాగ్యరాజ్, సిబ్బంది బాలాజీనాయక్, ముఖేష్ శుక్రవారం అర్ధరాత్రి గన్నవరం సమీపాన తనిఖీలు చేపట్టారు. ఈ సమయాన ఐదు ఇసుక తరలించేందుకు సిద్ధంగా ఉన్న ఐదు ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాగా, కొన్ని ట్రాక్టర్లకు నంబర్ ప్లేట్లు లేకపోవడాన్ని గుర్తించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

పెనుబల్లి: మండాలపాడు వాగు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను వీయంబంజర్ పోలీసులు పట్టుకున్నారు. మండాలపాడు గ్రామానికి చెందిన తడికమళ్ల మన్మధరావు మండాలపాడు వాగు నుంచి ఇసుకను అక్రమంగా అమ్ముతుండగా పోలీసులు ట్రాక్టర్‌ను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. మన్మధరావుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.వెంకటేష్ తెలిపారు.

సీపీఐ సదస్సును విజయవంతం చేయండి

సత్తుపల్లిరూరల్: ఈ నెల 4న ఖమ్మంలో జరిగే సీపీఐ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సింగు నర్సింహారావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సింగరేణి యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు దండు ఆదినారాయణ, రామకృష్ణ, యోబు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

పెనుబల్లి: మండలంలోని గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని శనివారం ఎంపీడీఓ అన్నపూర్ణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మల్టీపరపస్ వర్కర్లు రంగారావు, ఇబ్రాయేలు, మారేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ధరణి పోర్టల్ భూముల పరిశీలన

బోనకల్: మండలంలోని ఆళ్లపాడు, చిరునోముల, చొప్పకట్లపాలెం గ్రామాల్లో తహసీల్దార్ పున్నం చందర్ వ్యవసాయ శాఖ అధికారులతో కలసి రైతుల భూములకు సంబంధించి శనివారం ఫీల్డ్ లెవల్‌లో పరిశీలన జరిపారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 9 నాటికి భూముల పరిశీలన అన్ని గ్రామాల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మణ్, ఏఓ సరిత, ఏఈఓలు పాల్గొన్నారు.

తల్లాడ: ధరణిలో నెలకొన్న పెండింగ్ సమస్యలపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అధికారులు శనివారం అన్నారుగూడెం, గోపాలపేట, నరసింహారావుపేట గ్రామాల్లో రీ సర్వే నిర్వహించారు. ఈ నెల 9వ తేదీలోపు ధరణి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని వారు అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తల్లాడ ఆర్ఐ భాస్కర్ నాయక్, కార్యదర్శి వేణు, గోపాలపేట కార్యదర్శి పవన్, ఏఈఓ హసీనా పాల్గొన్నారు.



ఆళ్లపాడులో భూములను పరిశీలిస్తున్న అధికారులు

రికార్డుల పరిశీలన

ముదిగొండ: ముదిగొండ తహసీల్‌లోని ధరణి రికార్డులను ఖమ్మం ఆర్డీఓ గణేష్ శనివారం పరిశీలించారు. ధరణికి సంబంధించిన దరఖాస్తులు ఎన్ని వచ్చాయని అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. తప్పులు లేకుండా రికార్డులను సరి చేయాలని తహసీల్దార్ వై.రామారావును ఆర్డీఓ ఆదేశించారు.

‘పల్స్ పోలియో’ ఏర్పాట్లు పూర్తి

మధిరరూరల్: ఈ నెల 3న జరగబోయే జాతీయ టీకా దినోత్సవం సందర్భంగా అప్పుడే పుట్టిన శిశువు నుంచి 5 సంవత్సరాలలోపు వయసు కలిగిన పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. మధిర మండలంలో మాటూరుపేట, దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో, మొత్తం 46 పల్స్ పోలియో కేంద్రాల్లో 3,882 మంది పిల్లలకు, 3 ట్రాన్సిట్ బూత్‌లు, 2 మొబైల్ బూత్‌ల ద్వారా మొత్తం 4 రూట్లుగా విభజించి పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని వైద్యులు వీరబాబు, పృథ్వీ నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పల్స్ పోలియో బూత్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పనిచేస్తుందని, ప్రజలందరూ సహకరించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

కారేపల్లి: మండలంలో పలు పంచాయతీల్లోని 65 పోలింగ్ కేంద్రాల్లో 5,196 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని మండల వైద్యాధికారి బి.సురేష్ తెలిపారు. 4, 5వ తేదీల్లో మిగిలిన చిన్నారులకు ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేస్తామన్నారు.

సత్తుపల్లిరూరల్: మండలంలోని 21 పంచాయతీల్లో 34 బూత్‌లు ఏర్పాటు చేయగా.. మున్సిపాలిటీలో 14 కేంద్రాలు, బస్టాండ్‌లో రెండు కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలోని 7,155 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా గంగారం పీహెచ్‌సీ వైద్యుడు ఆర్.అవినాష్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.



సత్తుపల్లిరూరల్: గంగారంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

పల్స్‌పోలియో విజయవంతానికి ర్యాలీ..

తల్లాడ: మండలంలోని ఆదివారం నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తల్లాడ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో.. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి నుంచి ర్యాలీ ప్రారంభమై రింగ్ రోడ్డు సెంటర్, బస్టాండ్ సెంటర్ మీదుగా కొత్తగూడెం రోడ్డుకు చేరుకుంది. కార్యక్రమంలో మండల వైద్యాధికారి రత్న మనోహర్, సీహెచ్ఓ భాస్కర్, సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్య, సురేష్, ఎఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన అధికారులు

కల్లూరు ఆర్డీఓగా శ్రీనివాస్..



శ్రీనివాస్

కల్లూరు: కల్లూరు ఆర్డీఓగా కె.శ్రీనివాస్ శనివారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. కల్లూరులో ఆర్డీఓగా విధులు నిర్వహిస్తున్న ఎస్.అశోకచక్రవర్తి వరంగల్ జిల్లా నారాయణఖేడ్‌కు బదిలీ కాగా.. హనుమకొండ జిల్లా పరకాల ఆర్డీఓగా విధులు నిర్వహిస్తున్న కె.శ్రీనివాస్ ఇక్కడకు వచ్చారు.

మధిర సీఐగా మధు..

మధిర: మధిర సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా డి.మధు శనివారం పోలీస్ సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన సీఐ జాటోత్ వసంత్ కుమార్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో మధు నూతనంగా బాధ్యతలు చేపట్టారు.

వేంసూరు ఎంపీడీఓగా నాగేశ్వరరావు..

వేంసూరు: వేంసూరు ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా సత్తుపల్లి ఎంపీడీఓ చిన్న నాగేశ్వరరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. వేంసూరు ఎంపీడీఓగా పని చేస్తున్న జి.రమేష్ సెలవుపై వెళ్లడంతో ఆ బాధ్యతలను నాగేశ్వరరావుకు అప్పగించారు.



నాగేశ్వరరావు

లయన్స్‌క్లబ్ వీడీజీ-1 గా నంబూరి నామినేషన్



నామినేషన్ పత్రాలు సమర్పిస్తున్న నంబూరి మధు

వైరా: లయన్స్‌క్లబ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్–2 నంబూరి మధు వీడీజీ–1గా నామినేషన్ పత్రాలను జిల్లా నామినేషన్ కమిటీ చైర్మన్ లయన్స్‌పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీ కృష్ణకు అందజేశారు. శనివారం వైరాలో నిర్వహించిన కార్యక్రమంలో పీడీజీ మురళీ కృష్ణ మాట్లాడుతూ.. వీడీజీ–2గా ఖమ్మం నల్లగొండ జిల్లాల్లో ప్రతి క్లబ్‌ను సందర్శించి సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. కమ్యూనిటీ సర్వీసెస్ చైర్మన్‌గా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.

నిరుపేద విద్యార్థికి ల్యాప్‌టాప్..

వైరా లయన్స్‌క్లబ్ సభ్యుడు నంబూరి శ్రీనివాసరావు జన్మదినాన్ని పురస్కరించుకుని తాటిపూడికి చెందిన నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థి నువ్వుల భువనేశ్వరికి ఆన్‌లైన్‌లో పనుల నిమిత్తం ల్యాప్‌టాప్ వితరణ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పెనుగొండ ఉపేందర్‌రావు, చింతోజు నాగేశ్వరరావు, లగడపాటి ప్రభాకర్‌రావు, కొల్లా రాంబాబు, చింతలపూడి ప్రభాకర్‌రావు, మిట్టపల్లి సత్యం బాబు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌నగర్‌లో వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ నవ్యశ్రీ

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో గంగారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రక్త పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ నవ్యశ్రీ, ఏఎన్ఎం థాయమ్మ, అంగన్‌వాడీ పాల్గొన్నారు.

నేడు కల్లూరులో..

కల్లూరు: కల్లూరులోని బాలాజీ హైస్కూల్‌లో ఉచిత మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు వలసాల ఉదయ్ కిరణ్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో చెవి, ముక్కు, గొంతు, వినికిడి మరియు మాట సంబంధిత, మెదడు, వెన్నుముక సంబంధిత వ్యాధిగ్రస్తులకు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

మాజీ స్పీకర్ జయంతి వేడుకలు



శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కమాండెంట్ వెంకట్‌రాములు

సత్తుపల్లిరూరల్: మండలంలోని గంగారం 15వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో శ్రీపాదరావు జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెటాలియన్ కమాండెంట్ పి.వెంకట్‌రాములు పాల్గొని శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కమాండెంట్ వెంకట్‌రాములు, సహాయ దళాధిపతులు ఎ.తిరుపతి, కె.సమ్మయ్య, ఏఓ, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముదిగొండ: ముదిగొండ మండల పరిషత్ కార్యాలయంలో శ్రీపాదరావు జయంతి వేడుకలు అధికారులు నిర్వహించారు. ఎంపీపీ సామినేని హరిప్రసాద్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల అర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామారావు, ఎంపీఓ సూర్యనారాయణ, కార్యాలయ పర్యవేక్షులు పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొణిజర్ల: కొణిజర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రోజారాణి, ఎంపీఓ ప్రభాకర్‌రెడ్డి, మండల పరిషత్ సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

జాతర పనులు పరిశీలన

మధిర: మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని మధిర మృత్యుంజయ స్వామి ఆలయ వద్ద జరగనున్న జాతర ఏర్పాట్లను శనివారం కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి స్వామిని దర్శించుకునేందుకు వేలాదిమంది భక్తులు వచ్చే అవకాశం ఉంది. పండగ సందర్భంగా ఈ నెల 6 నుంచి ఐదు రోజులపాటు ప్రత్యేక ఉత్సవాలు జరగనున్నాయి. ఆలయ పాలకవర్గం నియామకం కాకపోవడంతో కాంగ్రెస్ నాయకులు సమిష్టిగా ఈ ఉత్సవాలను పర్యవేక్షిస్తున్నారు. మధిర నుంచి వైరా నదిపై మడుపల్లి వెళ్లేందుకు నదిలో రహదారి పనులను చేపడుతున్నారు. జాతరలో ఏర్పాటు చేసే దుకాణాల గురించి స్థలాలను పరిశీలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మున్సిపల్ కౌన్సిలర్ కోనా ధనికుమార్, నాయకులు వంశీకృష్ణ, బాలరాజు, రవికుమార్, రామారావు, విజయ్ కుమార్, సత్యంబాబు, రాజేంద్ర, వెంకటేశ్వర్లు, సందీప్, దేవిడ్, వనిజ, శ్రీనివాసరావు, ప్రసాద్ తదితరులు ఉన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వితరణలు వెల్లువ

వృద్ధాశ్రమానికి వీల్‌చైర్..

మధిర: మధిర పట్టణంలోని సుశీల డిగ్రీ కళాశాల రోడ్డులో ఉన్న ఆదరణ సేవా ఫౌండేషన్ వృద్ధాశ్రమానికి వీల్‌చైర్ వితరణగా అందజేశారు. ఇటీవల మృతి చెందిన ఆదర్శ ఉపాధ్యాయుడు కొంకా నారాయణ జ్ఞాపకార్థం ఆయన సతీమణి సుమతి, కుమారుడు రమేష్ కుటుంబ సభ్యులు శనివారం వృద్ధాశ్రమానికి హాస్పటల్ బెడ్, వీల్‌చైర్, వాకర్లను ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు నిస్సి హరిణికి అందించారు. సీనియర్ సిటిజన్స్ కాన్ఫిడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ పద్మావతి, వాసిరెడ్డి రాజీ పాల్గొన్నారు.

పాఠశాలకు పోడియం..

వైరా: వైరా ప్రభుత్వ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాల అవసరాల నిమిత్తం పాఠశాలకు పోడియం బహుకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాధవరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పదో తరగతి విద్యార్థులకు రూ.16 వేలు విలువ చేసే స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఉపాధ్యాయులు వరప్రసాదరావు, చంద్రశేఖర్, మాధవరావు, పద్మావతి, షఫీ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

పెనుబల్లి: మండలంలోని ముత్తగూడెం గ్రామానికి చెందిన పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ గుజ్జుల రాంబాబు ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబానికి పంచాయతీ నుంచి 3 నెలల వేతనం రూ.30లు ఆర్థిక సాయం అందించారు. అంతకు ముందే ఎమ్మెల్యే రాగమయి సాయమందించారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, సోమరాజు సీతారామారావు, మాధవరెడ్డి, వంగా దామోదర్,

పరీక్ష సామగ్రి పంపిణీ..

బోనకల్: మండలంలోని మోటమర్రి, కలకోట, బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలల్లో భాగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పరీక్ష సామగ్రి పీసీసీ సభ్యుడు పైడిపల్లి కిషోర్‌కుమార్, ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాధాకృష్ణలు అందజేశారు. గత ఏడాది 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాపారావు, నాగేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, రాయప్ప పాల్గొన్నారు.